




22 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర, రూరల్ పరిధిలోని పలు బైకులను చోరీ చేసి తక్కువ ధరకు విక్రయిస్తూ పోలీసుల కంట పడకుండా తప్పించుకొని తిరుగుతున్న నెల్లిపూడి మల్లికార్జున అలియాస్ మల్లి అనే దొంగను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి సుమారుగా రూ.10.04లక్షల విలువ చేసే 22 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసు కున్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి డాక్టరు కె.తిరు మలేశ్వరరెడ్డి నిందితుడు అరెస్టుకు సంబంధించిన వివ రాలు వెల్లడించారు. ఇటీవల బైకుల చోరీకి గురౌ తున్నట్లు ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటిని ని యంత్రించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రత్యేక బృందాల పర్యవేక్షణ, సాంకేతికతను ఆధారంగా చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నాయన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

మూడు పార్టీలు మొసలి కన్నీరు..!

- సామాజిక న్యాయం పట్టడం లేదు
- రానున్న ఎన్నికల్లో స్వతంత్రంగానే..
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సామాజిక న్యాయం విషయంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని, దేశవ్యాపితంగా సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తోన్న బిజెపికి ఎందుకు మద్దతు ఇస్తున్నారో ప్రజలు చెప్పాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు డిమాండ్ చేశారు. గురువారం నెల్లూరు నగరంలోని సిపిఎం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. టిడిపి నేతలు మైనార్టీ సంక్షేమం కోసమని, వైసిపి సామాజిక సాధికారిత బస్సుయాత్ర రెండో దశ ముగించారని, బిసిల సమావేశం విజయవాడలో నిర్వహించారన్నారు. వీటిని పరిశీలించినప్పుడు వైసిపి,టిడిపి, జనసేన సామాజిక న్యాయం కోసం పనిచే స్తున్నామని చెప్పుకుంటు న్నాయన్నారు. సిటిజన్ షిప్ అమెండ్‌మెంట్ యాక్టు విషయంలో పార్లమెంట్‌లో వైసిపి, టిడిపిలు బలపరిచాయన్నారు. కలకత్తాలో అమిత్‌షా ఎవరు అడ్డువచ్చినా యాక్టును అమలుచేస్తామని చెప్పారన్నారు. ఇదే అమలు జరిగితే మైనార్టీల హక్కులు పూర్తిగా దెబ్బతింటా యన్నారు. మతప్రాతిపదిక పౌరసత్వం ఇచ్చే పద్ధతి వస్తుందన్నారు. ఇది మైనార్టీలను దెబ్బతీయ డానికేనన్నారు. దానిని దేశంలోని అన్ని పక్షాలు వ్యతిరేంచాయని, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి మద్దతు తెలపడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా చట్టసవరణను వ్యతిరేకిస్తారా చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం, క్రిస్టియన్ కోసం పనిచేస్తున్నామని చెప్పడం బూటకమన్నారు. మైనార్టీలకు ద్రోహం చేయడానికి ఆ పార్టీలు సిద్ధమయ్యాయని బావించాల్సి వస్తుందన్నారు. సామాజిక న్యాయం విషయంలో ఎస్‌సి, బిసి, మైనార్టీలకు ఎంతో చేశామని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు రద్దు చేసిందన్నారు. జనాభా ప్రకారం నిధులు కేటాయించాలి ఉంటే మోడీ ప్రభుత్వం తీసేసిందని, దీని కారణంగా రాష్ట్రాలకు రావాల్సిన నిధులు తగ్గిపోయాయని తెలిపారు. సామాజిక న్యాయానికి హాని చేశారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ పునరుద్ధించాలని ఎప్పుడైనా వైసిపి ప్రశ్నించిందా అని అన్నారు. దీనిని ప్రశ్నించకుండా సామాజిక బస్సు యాత్ర చేసే హక్కు వైసిపికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణనను నిర్వహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలు తీయనుందని,దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు కులగణన చేయాలని అడిగితే బిజెపి అందుకు తిరస్కరించిందన్నారు. రాష్ట్రంలో జగన్ నిర్ణయం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే మాత్రమేనని, దానికి ఎలాంటి చట్టబద్ధత లేదన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. దీనిని సామాజిక న్యాయం అంటారా అని ప్రశ్నించారు. వైసిపికి చిత్తశుద్ధి లేదని, కేవలం సామాజిక న్యాయం పేరుతో పబ్బం గడుపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్రంగా సిపిఎం వ్యవహరి స్తుందన్నారు. జాతీయ స్థాయిలో బిజెపి ఓటమికి తాము పనిచ స్తామన్నారు. రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా ఎవరైతే పనిచేస్తారో వారితో ముందు కుపోతామన్నారు. నాగార్జున సాగర్ నీటి విషయంలో ఇప్పుడు ఘర్షణ వాతావరణ రావడం దురదృష్టకరమన్నారు. కలిసి మెలిసి రెండు రాష్ట్రాల ప్రజలు మెలగాలన్నారు. తెలంగాణ ఎన్నికల సమయంలో దీనిని ఎందుకు పెట్టారోనన్నారు. సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలని, రెండు రాష్ట్రాలు చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవాలన్నారు. దొంగ ఓట్లు ఎక్కువన్నా తొలగించాలన్నారు. గత ఎంఎల్‌సి ఎన్నికల్లో దొంగ ఓట్లుతో అధికారపార్టీలు గడ్డితిన్నాయని, తాము నష్టపోయామన్నామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

వాయు 'గండం'..!

మూడు రోజులు భారీ వర్షాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఆగ్నేయ బంగాళాఖాతం దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతాల మీద ఉన్న తీవ్ర అల్పపీడన ప్రాంతం, వాయువ్య దిశగా కదిలి ఆగ్నేయ బంగాళా ఖాతం మీద ఉందని, ఇది బలపడి ఈనెల 3న తెఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీని కారణంగా మూడు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. ఒక మోస్తరు నుంచి భారీగా వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకా శముందన్నారు.ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముందని అమరావతి వాతారణ కేంద్రం తెలియజేసింది. అధికారులు అప్రమత్తమయ్యారు.

నేటి నుంచి లక్ష దీపోత్సవాలు

ప్రజాశక్తి -నెల్లూరు :నేటి నుంచి మూడు రోజుల పాటు నగరంలో లక్ష దీపోత్సవాలు నిర్వహించనున్నట్లు విపిఆర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానంలో 1,2,3 తేదీల్లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులు కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు , భక్తులు అదిక సం ఖ్యంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

గ్రూప్ -2 పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు :గ్రూప్-2 పరీక్షలకు హజరయ్యే నిరుద్యోగు గిరిజన యువతకు ఉచిత శిక్షణకు సంబంధించి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గురువారం పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలకు చెంది, గ్రూప్-2 పరీక్షలకు సిద్ధమౌతున్న నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు తిరుపతిలోని ప్రముఖ కోచింగ్ సెంటర్‌లో ఉచిత భోజన వసతితో కూడిన కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి 8187899877 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కనిగిరి రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి గుడి వెనుక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి కందుకూరు నాంచారమ్మ కాలనీ చెందిన నల్లబోతుల మురళి భార్య విజయలక్ష్మి నల్లబోతుల. ప్రసాద్ మాధవి అన్నప్రసాద వితరణ చేసింది. భవన నిర్మాణం కోసం రూ 101,116 విరాళం అందజేశారు. శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు ఇస్కాల వెంకట నరసింహ, మాదాలవెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీని వాసులు, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై

సాగు రైతులకు సంపూర్ణ హక్కులు : కాకాణి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు :ఎటువంటి హక్కు లేకుండా కొన్ని దశాబ్దాల కాలం నుంచి తాము పంటలు సాగుచేసుకుంటున్న అసైన్డ్ భూములపై రైతులకు సంపూర్ణ హక్కు హక్కు కల్పించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి కాకాణి గోవర్ధన్ పేర్కొన్నారు. గురు వారం మనుబోలు మండల కేంద్రంలోని సిపిఆర్ కళ్యాణ మండపంలో ఆ మండలానికి సంబంధించి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న 859 మంది లబ్ధిదారులకు చెందిన 1,027 ఎకరాలకు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పేద రైతులు భూములను సాగు చేసుకుంటున్నారని, వారికే పట్టాలు ఇస్తే ఆ రైతు కుటుంబాలకు మేలు చేకూరుతుందన్న ఉద్దేశ్యంతో రైతుల కలను సాకారం చేస్తూ కోట్ల రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను కలిపి సుమారు 6,500 ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజక వర్గ పరిధిలోని 5 మండలాల్లో 5,023 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. కోట్లాది రూపాయల ఆస్తులకు సంబంధించి రైతులకు హక్కులు కల్పిస్తూ, వారి భవిష్యత్ తరాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపడం, ఏ రాష్ట్రంలో లేనివిధంగా అసైన్మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తహశీల్దార్ శివ కృష్ణయ్య, ఎంపీడీవో ప్రసాద్, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

విద్యా రంగంలో సమూల మార్పులు : సజ్జల

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

సిఎం జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని డిఆర్ ఉత్తమ్ కన్వెన్షన్ హాల్లో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకష్ణారెడ్డికి ఆత్మీయ సన్మానం జరిగింది. పలువురు ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు, కాంట్రాక్టు లెక్చరర్లు ఆయనకు కృతజ్ఞలు తెలిపారు. ఎనిమిదేళ్ల పాటు రెన్యువల్ లభించడం, కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులరైజ్ కావడం, కేజీబీవీ ఉపాధ్యాయులకు వేతనాల పెంపు, ఇలా ఉపాధ్యాయులకు సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించినందుకు ఆయన్ను సన్మానించారు. జగన్మోహన్ రెడ్డి గారు పరిష్కరిం చారని తెలిపారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పలువురు ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు, కాంట్రాక్ట్ లెక్చరర్లు, కేజీబీవీ, వైఎస్ఆర్‌టిపి, పి ఆర్ టి యు, నాయకులు పాల్గొన్నారు.



సజ్జలను సన్మానిస్తున్న దృశ్యం

నేడు 'చలో కలెక్టరేట్' : ఎస్‌ఎఫ్ఐ


ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడులో గురువారం ఎస్ఎఫ్ఐ ఉలవపాడు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎస్. అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యారంగ అభివద్ధికి తాము ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నార. ఈ నేపథ్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 1న నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉలవపాడు మండల కేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు కళాశాల హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. వసతి విద్యాదీవెన బకా యిలను విడుదల చేయాలని కోరారు జయప్రదం చేయాలని కోరారు. సిహెచ్ బన్నీ,డిఆకాష్.సిహెచ్ సుమంత్ పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : అకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాలు చేస్తోంది. గురువారం గుర్రం సింగయ్య గుప్తా,నిర్మలా దేవి దంపతుల సహకారంతో కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి ఉలెన్ రగ్గులు పంపిణీ చేవారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, సేవాప్ర దయ రవ్వా శ్రీని వాసులు రగ్గులను అందచేసిన గుర్రం సింగయ్యగుప్తా, నిర్మలాదేవి దంప తులకు కతజ్ఞతలు తెలిపారు. గుర్రం సింగయ్యగుప్తా, నిర్మలాదేవి దంపతులు మానేపల్లి బుచ్చయ్య గుప్తా పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు తూర్పు వడ్డిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్లో కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం ప్రియంవద అధ్యక్షతన సమీక్ష సమావేశం గురువారం జరిగినది. కందుకూరు డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నుండి ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకులు హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా నుంచి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ షైనీ పాల్గొన్నారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో గర్భిణులకు ఇవ్వాల్సిన సర్వీసులు గురించి చర్చించారు. ఎమ్ పి హెచ్ ఈ ఓ షేక్ ఆరిఫుల్లా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు , ఏ ఎన్ యం లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోటారు వాహనాల తనిఖీ అధికారి రఫీ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు :నెల్లూరు ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశాల మేరకు కందుకూరు బి. ఆర్ ఆక్స్ఫర్డ్ జూనియర్ కళాశాలలో గురువారం రహదారి భద్రత పై అవగాహనా సదస్సును జరిగింది. ఇందులో భాగంగా కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె ఎమ్‌డి రఫీ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నియమ నిబంధనలగురించి అందరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. రహదారి భద్రత గురించి అందరు తెలుసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహితముగా వాహనములను నడుపాలని తెలిపారు. వర్షాకాలం కావడం వల్ల వాగులు వంకలు ప్రమాదకరంగా ప్రవహిస్తూ ఉంటాయి. కావునా ప్రతి ఒక్క వాహనదారులు నీటి ప్రవాహము తగిన తరువాత మాత్రమే ప్రయాణము కొన సాగిం చాలన్నారు. స్కూల్ , కాలేజీ బస్సులు నడుపు డ్రైవర్లు జాగురతతో వాహ నాన్ని నడిపి స్కూల్, కాలేజీ విద్యార్తులను వారివారి గృమస్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు.

వినికిడి సమస్య నివారణకు కృషి

ప్రజాశక్తి-కందుకూరు : వినికిడి సమస్య లేని కందుకూరు నియోజకవర్గం కోసం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాము శక్తి వంచన లేకుండా కషి చేస్తున్నట్టు రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ ఉన్నం నళినీ దేవి గురువారం తెలిపారు. తాను ఛైర్‌పర్సన్‌గా ఉన్న ఈ ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కందుకూరు నియోజక వర్గ పరిధి లోగల గ్రామాల్లోని ప్రజల నుంచి వినికిడి సమస్య గల వారి నుంచి దరఖాస్తులను కోరగా సుమారు 150 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 2న నిపుణుల ద్వారా పరీక్షలు నిర్వహిస్తా మన్నారు.పూర్తి వివరాలకు 91 85220 37395 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

వైద్య కేంద్రంలో తనిఖీ

గుడ్లూరు :గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్న యునాని వైద్య కేంద్రాన్ని జిల్లా రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజ గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రజలకి యునాని వైద్య మందుల గురించి అవగాహన కల్పించారు. ఉచితంగా మందులు అందజే యాలన్నారు. ఆవైద్య కేంద్రం డాక్టర్ విమల ప్రియదర్శిని పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్..!

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని పోలినేని చెరువు సచివాలయంలో 'మా నమ్మకం నువ్వే జగన్.. ఎపికి జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని సర్పంచ్ యాళ్ల సుబ్బ రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి ఇంటూరు భారతి, మండల వైసిపి అధ్యక్షులు పరిటాల వీరస్వామి, జె సిఎస్ మండల కన్వీనర్ అనుముల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సంక్షేమం పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు వైసిపి సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు పెగడ బుజ్జి గుత్త ఆంజనే యులు ప్రగడ సుధాకర్ పెగడ శీను ఇరపని సతీష్ ఉన్నారు.



వలేటివారిపాలెంలో..

ఉలవపాడు : మండలంలోని 3వ సచివాలయం పరిధిలో గురువారం నాడు "మా నమ్మకం నువ్వే జగనన్న" ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాలు నిర్వహించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఎంపిడిఓ ఎల్ చంచమ్మ, ఎంపిపి వాయుల మస్తానమ్మ, సర్పంచి చేవూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, జెసిపి కన్వీనర్ వెలి చర్ల ధనకోటి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి, వైసిపి నాయకులు సీతారామరెడ్డి, కష్టారెడ్డి, సుబ్బారెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి


ఓటమి భయంతో దాడులు : టిడిపి

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఉన్న దొంగ ఓట్లు బయటపడతాయని, వాటిని తొలగిస్తే ఓటమి తథ్యమని భయంతో ఓటర్ వెరిఫికేషన్ కి వెళ్తున్న తమ కార్యకర్తలపై ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్ దాడులు చేయిస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిల్ రౌడీయిజంపై ఘాటుగా స్పందించారు.. తమ కార్యకర్తల జోలికొస్తే తరిమి తరిమి కొడతామని ఆయన హెచ్చరించారు. టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. విజయ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

క్రీడాకారుల ప్రతిభ వెలికితీత

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :క్రీడాకారులు క్రీడల్లో తమ ప్రతి భను చాటేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర పోటీలు ఒక చక్కని వేదిక అని వి ద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఎంఈఓ కార్యాలయంలో అ యన మీడియా ప్రతినిధుల స మావేశంలో ఆటాడుదాం ఆం ధ్ర పోటీల వివరాలు వెల్లడిం చారు. ఎంఇఒ మాట్లాడుతూ ఈ పోటీలు గ్రామాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తారన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ క్రీడల్లో ఈ పోటీలు వుంటాయని వేణుగో పాల్ రెడ్డి చెప్పారు. ఈ క్రీడల లో పురుషులతో పాటు స్త్రీల కు కూడా ప్రవేశం వుందని తె లిపారు.



మాట్లాడుతున్న వేణుగోపాల్‌రెడ్డి



నెల్లూరులో..

ఎపికి జగన్ ఎందుకు కావాలంటే..!

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

ఎపికి మళ్లీ జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీలె ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు అనే అంశాన్ని ప్రజలకు వివరిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అనంతరం డివిజన్‌లోని 2వ సచివాలయం పరిధిలో పార్టీ జెండాను డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆవిష్కరించారు. 41 వ డివిజన్ అధ్యక్షులు కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, స్థానిక డివిజన్ నాయకులు రెహ్మాన్, హరిత రెడ్డి, శశికళ, రిజ్వానా, అజీజ్,ప్రసాద్, మంజూర్ శివ, రవీంద్ర రెడ్డి, సుభాని, షమ్మీ, షఫీ, ఫయాజ్ ఉన్నారు.

తోటపల్లిగూడూరు :మండలం వరకువిపూడిలో గురువారం "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్ర మం జరిగింది. ఎంపిడిఒ ప్రత్యూష అధ్యక్షతన, సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి పర్యవే క్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, జిల్లా అ ధికార ప్రతినిధి తలమంచి సు రేంద్ర బాబు, ఇఓపిఆర్డి నారా యణ రెడ్డి పాల్గొన్నారు.

కందుకూరు :గడప వద్దకే సంక్షేమం తెచ్చిన వ్యకి జగన్మోహన్ రెడ్డి అని జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ అన్నారు. కందుకూరు పట్టణంలోని ఎర్ర వడ్డి పాలెం సచివాలయం వద్ద గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడారు. వైసిపి నేతలు రావులకొల్లు బ్రహ్మానందం, జాజుల కోటేశ్వరరావు, పకర్దీన్ ఆలీ అహ్మద్, గణేషం గంగిరెడ్డి, చింతలపూడి మోహన్ రావు, గొట్టిపాటి రోశయ్య, పబ్బిశెట్టిశివ, గేరామ నోహర్ ,రేణమాల అయ్యన్న, దేవిశెట్టి రాజేష్, షేక్ రహీం ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఆదాల

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజ కవర్గంలోని వైసిపి ప్రజా ప్రతినిధులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్ డివిజన్లలో, రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు.

పెరంకొండలో చోరీ

ప్రజాశక్తి -కలువాయి : కలువాయి మండలంలోని పెరంకొండ గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బంకుకు కన్నం వేసి చోరీ చేసిన గురువారం వెలుగుచూసింది. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి బొంకు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు బంకుకు కన్నం వేసి చోరీకి పాల్పడ్డారు. దుకాణంలో ఉన్న 20 వేలు చోరీ చేశారు. కలువాయి ఎఎస్ఐ రమణయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు : అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి వల్ల గ్రామాల్లో పారిశుధ్యం కాస్త అటకేక్కింది. ఫలితంగా ఓ వైపు దోమలు విజృం భిస్తుండగా, మరోవైపు దుర్గంధం వెదజల్లుతోంది. వెరసి వ్యాధులు ప్రభుల తుం డడంతో తోటపల్లిగూడూరు మండలంలోని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. మండలంలోని నరుకూరు, ఇస్కపాలెం, తోటపల్లిగూడూరు, విలు కానిపల్లి, కోడూరు, ఈదూరు, తదితర గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి పారిశు ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి -పొదలకూరు : పట్టణంలోని శివాలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో గత పదిహేడు రోజులుగా దాతల సహకారంతో అయ్యప్పలకు ఉచితంగా భిక్ష అందిస్తూ తమ ఔదార్యాన్ని చాటుతున్నారు. గురువారం నిత్యాన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోలేరమ్మ దేవస్థానం ఛైర్మన్, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు వారి కుటుంబం సభ్యులు వ్యవహరించారు. మొలబంటి రాజారావు - చిన్నమ్మ, శేఖర్ బాబు - రాజ్యలక్ష్మి, ప్రసాద్ - సుజాత, రాము- సాయిలత దంపతులు పాల్గొన్నారు.

ముస్లిముల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ అవగాహన సదస్సు ఒంగోలులోని బండ్ల వారి కళ్యాణమండపంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ రసూల్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల వర్క్ షాప్ జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి చైర్మన్ ఎంఎ షరీఫ్ ,రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆ జిల్లా నేతలు హాజర య్యారు. ఆ వర్క్ షాపునకు కందుకూరుకి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ హాజరై మాట్లాడారు.



తరలిన నాయకులు

టిడిపి పిలుపు మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిం చబోయే ఘర్ ఘర్ కా నారా, చంద్రబాబు హమారా కార్యక్రమం నిర్వహణ పై నేతల చర్చించారు. ఈ సమావేశానికి కందుకూరు నియోజకవర్గం నుంచి పలువురు ముస్లిం నాయకులు తరలి వెళ్లారు. నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, కందుకూరు పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నాయకులు షేక్ ఖలీల్, షరీఫ్, నజీర్, సయ్యద్, గౌస్ బాషా, అబ్దుల్ రెహమాన్, మాబాషా, బాషా ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్లు చేయించండి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో సచివాలయ స్థాయిలో క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో మొదలైన ఐదు గేమ్స్‌లో పాల్గొనదలచిన యువతీ యువకులు రిజిస్ట్రేషన్ చేయించాలని సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు ఎంపీడీఓ జనార్ ప్రవీణ్ తెలిపారు. గురువారం ఆయన అప్పారావుపాలెం, జట్టిపాడు సచివాలయాలను సందర్శించి 15 సంవత్సరాల పైబడిన ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభను వెలికి తీసే విధంగా గ్రామాలలో విస్తృతంగా అవగాహన కల్పించి ఎక్కువమంది తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేయాలన్నారు. సచివాలయ స్థాయిలో ఈ క్రీడలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమన్వయంతో ఈ పోటీల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారిని భాగస్వాములను చేసి సచివాలయ పరిధిలో డిసెంబర్ నెల 15వ తేదీ నుండి నిర్వహించనున్న క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ

కావలిని కనకపట్నం చేసేందుకు సహకరిస్తా

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గాన్ని కనకపట్టణంగా అభివృద్ధి చేసేందుకు కావలి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి రాజ్య సభ సభ్యుడిగా సహకరిస్తానని బీద మస్తాన్‌రావు హామీ ఇచ్చారు. గురువారం కావలి టౌన్ 8వార్డ్ లో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా 195వ రోజు ఆయన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కందుకూరు ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని స్థానికులు ఘనంగా ఆహ్వానించారు. గుర్రాల మీద ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని, కావలిలో 3వ సారి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని, కందుకూరు లో మానుగుంట మహీధర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో 8వ వార్డు వైసీపీ నాయకులు సయ్యద్‌హాలీద్ హమీద్, పుత్తూరు నాగాచారి, నెల్లూరు రమేష్, పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ,కలీం, తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల ద్రోహి వెల్లంపల్లి

ప్రజాశక్తి-కావలి: ఆర్య వైశ్యుల ద్రోహి వెల్లంపల్లి శ్రీనివాస్ అని కావలి టిడిపి ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. గురువారం కావలి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం టిడిపి కార్యాలయంలో ఆర్యవైశ్య నేతల ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస్ సవాల్ విసిరిన టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ కి మద్దతుగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని, ఆర్యవైశ్యులకు టిడిపి ఏం చేసింది? చర్చకు రావాలన్న వెల్లంపల్లికి కనీస జ్ఞానం లేదన్నారు. కార్తీక మాసంలో వన సమారాధనకు భూమి పూజ చేస్తే,దానిని అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. డిసెంబర్ 3న విజయవాడ కన్యకాపరమేశ్వరి ఆలయంలో చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. సమావేశంలో కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, సెక్రటరి చవల మురళి, తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకులు చవల రామకష్ణ, పోతుగంటి శ్రీకాంత్, కటకం రాము, వాయు గుండ్ల వెంకటేశ్వర్లు, అచ్యుత శ్రీకాంత్, నటుకుల వెంకట సురేష్, ఇడిముక్కల పవన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

జాతీయ స్థాయి పోటీలకు జెబిఆర్ విద్యార్థి

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఏ. సాత్విక్ ఇటీవల మన్నెం జిల్లా పార్వతీపురం మండలం, జోగిపేట గ్రామంలో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ఆర్చరీ విభాగంలో అండర్-17లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు మన రాష్ట్రం నుంచి ఎంపికయ్యాడు. ఈ మేరకు గురువారం పాఠశాలలో సాత్విక్ అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థి ఆర్చరీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం కోవూరుకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరిచి జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి సాత్విక్ ఆర్చరీ విభాగంలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసిన ఆర్చరీ కోచ్ భరద్వాజును ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీపి షరీఫ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, తదితరులు ఉన్నారు.


అభినందిస్తున్న నాయకుడు

సరిహద్దు తగాదాలు పరిష్కారం

ప్రజాశక్తి-సీతారామపురం: గ్రామాలలోని రైతులకు చెందిన భూమి సరిహద్దు తగాదాలు భూ సర్వే తో పరిష్కారం అవుతాయని తహశీల్దార్ ఎంవికె .సుధాకర్ బాబు తెలిపారు. ఇటీవల భూ సర్వే నిర్వహించిన ప్రాంతాలలోని ఓ గ్రామమైన నారాయణమ్మపేటలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 50 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగిందని తదుపరి ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారిన రైతుల వద్ద భూమిలో భూ సర్వే చేయకపోవడంతో ఎన్నో భూ సమస్యలు, సరిహద్దు తగాదాలు జరుగుతూ ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో మరలా రాష్ట్రంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలోని భూములను రి సర్వే చేయించి రైతులు వారికి చెందిన భూములకు హద్దులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: సచివాలయం సిబ్బంది తమ పనితీరును మెరుగు పరుచుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన వారికి అందజేయాలని జిల్లా ప్రజా పరషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి శ్రీ బి. చిరంజీవి తెలిపారు. గురు వారం ఆయన ఆకస్మికంగా ఏ.ఎస్. పేట మండల పరిధిలోని జమ్మ వరం సచివాలయంను తనిఖీ చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరి, సిందూర, డిజిటల్ అసిస్టెంట్ రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఆడుదాం ఆంధ్ర యాప్

రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్ర యాప్ రిజిస్ట్రేషన్లు నమోదు ప్రక్రియ వేగవంతంగా చేయాలని ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మండలంలోని కాం చెరువు, తోటల చెరువుపల్లి సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది యూనిఫామ్ దుస్తులు ధరించి విధులకు హాజరు కావాలన్నారు. సమయపాలన పాటించి సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారులను నమోదు చేయాలన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాసంక్షేమమే సిఎం ధ్యేయం


జలదంకిలో

ప్రజాశక్తి-జలదంకి

రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ఆశయం అని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆమోగయోగ్యమైన నవరత్నాలు పథకాలను అమలు చేస్తున్నాని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో ఫ్రీ హోల్డ్ అసైన్ పట్టాల కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషం గా ఉండాలని ధ్యేయంతోనే ఎప్పుడో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు కూడా పూర్తి హక్కులు కల్పించిన ఘనత జగనన్నదే అన్నారు. రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతుందని మరల ముఖ్యమంత్రిగా జగనన్న వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివద్ధి చెందుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. కింది స్థాయి అధికారులుగా సమస్యలు పరిష్కరించక పోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయన్నారు.కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, ఎంపీడీఓ బి సింగయ్య, తహశీల్దార్ బివి రమణారావు, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాసులు, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, రెవెన్యూ సిబ్బంది, వైసిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు: పేదలు లేని సమాజ నిర్మాణానికి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో కషి చేస్తున్నారని ఎంపీపీ గాలి జ్యోతి పేర్కొ న్నారు. మండలంలోని రామన్నపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో గ్రామానికి అందిన రూ.14.73 కోట్ల సంక్షేమ పథకాలను బోర్డుపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఎలాంటి సిఫార్సులు లేకుండా నేరుగా నగదు అందించడం ద్వారా వారి ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడటంతో పాటు సంతోషంగా ఉన్నారని తెలిపారు పేదలు లేని సమాజం ద్వారానే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని నమ్మిన మన ముఖ్యమంత్రి అందుకు ఎంతో కషి చేస్తున్నారన్నారు. డేవిడ్ మాట్లాడుతూ ఎలాంటి సిఫారసులు లేకుండా నేరుగా అర్హులకు నగదు అందేలా 33 పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు ఇలాంటి ముఖ్యమంత్రిని మరలా ఆశీర్వదిస్తే పేదరికం లేని రాష్ట్రాన్ని చూడవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకి ధనమ్మ, నాయకులు కాకి శ్రీనివాసులు, పిన్నంరెడ్డి సాయి మోహన్ రెడ్డి, గాలి సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ధోనిపర్తి సురేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్ లు పాల్గొన్నారు.


పట్టాలు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-జలదంకి: చిన్న పంచాయతీలలో కూడా కార్పొరేట్ కార్యాల యాల భవనాల నిర్మాణం ముఖ్య మంత్రి జగనన్న పాలనలో జరిగిందని వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివద్ధి జగనన్నతోనే సాధ్యం అన్నారు. సచివాలయాల ఏర్పాటుతో ప్రజల ముంగిటకే ప్రభుత్వం సేవలు వచ్చాయన్నారు. గురువారం అన్నవరం సచివాలయం పరిధిలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం గుమ్మడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలవల్లి మాట్లాడారు. వాలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వం సంక్షేమ పథకాలు కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు. తరువాత వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి సింగయ ఇస్కు మదన్మోహన్ రెడ్డి, మేదరమెట్ల శివ లీలమ్మ, రావి ప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, బోడి మల్ల కష్టారెడ్డి, గండు కష్టారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రేవతి, మౌనిక, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

రాష్ట్ర రాజకీయాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ట్రెండ్ సెట్టర్... పరిపాలనలో రోల్ మోడల్ అని మండల గౌరవ అధ్యక్షుడు నవీన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వరిని దండిగుంట దీన్ని గ్రామాలలో వైఏపీ నీడ్స్ జగన్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా దండిగుంట, వరిణి, దిన్ని గ్రామాలలో పార్టీ జెండాని జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్ రెడ్డి, జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందన్నారు.అనంతరం జెడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య మాట్లాడుతూ మండలంలో 13 పంచాయతీలలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు సచివాలయ సిబ్బందికి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భక్తవత్సలం, మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి, నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, సర్పంచులు రావెళ్ల మల్లిఖార్జున్, బెల్లంకొండ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు కృషితో అభివృద్ధిలో ముందంజ


ఇందుకూరుపేటలో

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కృషితో వైసీపీ ప్రభుత్వంలో మైపాడు గ్రామం అభివద్ధి వైపు పరుగులు పెడుతుందని మైపాడు సర్పంచ్ సంఘం వెంకయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని మైపాడు గ్రామంలో "వై ఏపీ నీడ్స్ జగన్"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైపాడు సెంటర్‌లో వైసిపి జెండాను జెడ్‌పి వైస్ చైర్మన్ శ్రీహరికోట కోట జయలక్ష్మి ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర పశు గణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి సచివాలయ వద్ద గ్రామానికి వచ్చిన ప్రభుత్వ పథకాల డిస్ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయంలో యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి కషితో గ్రామం అన్ని విధాల అభివద్ధి చెందిందన్నారు. తొందరలోనే నెల్లూరు నుండి మైపాడుకు ఫోర్ వే లైన్ రాబోతుందని దీనికి కారణమైన ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్థానిక యువనాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమ ంలో ఇఒపిఆర్‌డి వసుంధర, ఆక్వా సొసైటీ డైరెక్టర్ పామంజి నరసింహ, బందీల వెంకటరమణయ్య, ఎంపీటీసీలు గం 0పల సుబ్రహ్మణ్యం, కునింగారి రమణయ్య, శివాలయం చైర్మన్ కనుపూరు సురేంద్ర, నరేష్ విజయ్ మరియు వైసీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

ప్రజాశక్తి-సీతారామపురం: మండలంలోని ఉపాధ్యాయులందరూ విద్యా బోధనలో సుస్థిరాభివద్ధి లక్ష్యాలను సాధించాలని ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలలు నడవాలని ఎంఇఒ మస్తాన్ వలి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను, సుస్థిర అభివద్ధి అందించి పేదరిక నిర్మూలన జరగాలని విద్యార్థులలో సామర్థ్యాలను పెం పొం దించుటకు ఉపాధ్యాయులలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. వర్క్ బుక్కును ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, కార్యదర్శి రామకష్ణంరాజు, ఉపాధ్యాయులు కలివేల రవి, ప్రమీల, జాకీర్ హుస్సేన్, ఏడుకొండలు, బాలకృష్ణారెడ్డి లను సన్మానించారు.


పట్టాలు పంపిణీచేస్తున్న దృశ్యం

పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి: 2003 సంవత్సరం పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలిస్తూ పాలక ప్రభుత్వం అన్ని హక్కులను కల్పించింది. పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23 పంచాయతీలుగాను దాదాపు మూడువేల మందికి పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. పై కార్యక్రమం ఏవి ఆర్ కళ్యాణ మండపంలో గురువారం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చే హక్కు కల్పించినట్లయితే లబ్ధిదారులు అమ్ముకోవడానికి కొనుగోలు చేసే వారికి సులభతరంగా ఉంటుందని ఉద్దేశంతో పై కార్యక్రమం చేపట్టినట్లు మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పాలూరు మాల్యాద్రి రెడ్డి, కన్వీనర్ కా టం రవీంద్రారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, బి.మస్తాన్ రెడ్డి, ములక శ్రీనివాసులు రెడ్డి, చడ్డ రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎవరిని మభ్య పెడతారు..

ప్రజాశక్తి-జలదంకి: ఎవరిని మధ్య పెట్టాలని వైసిపి కార్యక్రమాలకి హాజరవుతున్నావు,? పార్టీలో చేరావా లేక అనుచరులను పార్టీలో చేర్చావా అంటూ గోపన్నపాలెం మాజీ సర్పంచ్ ఎదురురి రామిరెడ్డి తీరుపై వైసిపి గోపన్నపాలెం నాయకులు గండు కష్టారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం జలదంకిలో పట్టాల పంపిణీ కార్యక్రమంలో రామిరెడ్డి వర్సెస్ కష్టారెడ్డి విమర్శలు సంధించుకున్నారు. నువ్వు టిడిపి నుంచి వైసీపీలోకి ఎప్పుడు చేరావంటూ పార్టీ కండువా కప్పుకున్నావా అంటూ కష్టారెడ్డి ప్రశ్నించగా, నువ్వు ఎప్పటినుంచి రాజకీయాల్లోకి వచ్చావంటే కష్టారెడ్డిని రామిరెడ్డి ప్రశ్నించడం జరిగింది. ఇవాళ కొద్ది నెలలుగా ఎదురూరు రామిరెడ్డి వైసిపి కార్యక్రమాలకి హాజరవుతున్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి గండు సోదరులు వైసిపి నాయకులుగా కొనసాగుతూ అన్ని కార్యక్రమాలు గోపన్నపాలెంలో తామై చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో నాయకుల సమక్షంలో పెద్దపెద్దగా విమర్శలు చేసుకోవడం అందరూ ఆసక్తిగా చూశారు. మరి రాజన్న ఈ సమస్యను పరిష్కరిస్తారా,? రామన్న వైసిపి కండువా కప్పుకుంటారా లేదా అనేది చర్చనీయాంశమైంది.


మాట్లాడుతున్న అధికారి

మార్పులు చేర్పులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-విడవలూరు: మండలంలో ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులను డిసెంబర్9లోపు పూర్తిచేయాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ రమాదేవి సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోఉన్న తప్పులను సరిచేసి త్వరితగతిన ఓటర్లజాబితాను సిద్ధం చేయాలన్నారు. మండలంలోని 51 పోలింగ్ కేంద్రాలలో రెండు మూడు తేదీలలో ప్రతి పంచాయతీలో ఈసమ స్యల పై ప్రత్యేక సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసదస్సులను ప్రజలు ఉపయోగిం చుకోవాలని కోరారు. నూతన ఓట్లు నమోదు, మార్పులు, చేర్పులకు బిఎల్ఒలను సంప్రదిస్తే సరి చేస్తారని అవకాశాన్ని ప్రజలు ఉపయోగిం చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బిఎల్ఒలు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సంగం: మండలంలోని సిద్దీపురం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బుచ్చిరెడ్డిపాలెం వైపు వెళ్తున్న ఆర్టీసి బస్సు సిద్ధీపురం వద్ద రహదారి పై నిలిపి ప్రయాణికులను ఎక్కించుకుంటుండగా వెనుకవైపు నుంచి మినీ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలవక పోవడంతో ఆర్టీసి సిబ్బంది ప్రయాణికులను మరొక బస్సు లో తరలించారు. ఈ ప్రమాదానికి లారీ డ్రైవర్ నిద్రమత్తు కారణమని ప్రయాణికులు ఆరోపించారు. పోలీసులు వివరాలు సేకరించి విచారణ చేపట్టారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలబాలికల సురక్షిత పై విద్యార్థినులకు వైద్యాధికారి డాక్టర్ శాంతి అవగాహన కల్పించారు. ప్రతి గురువారం స్కూళ్లను సందర్శించి విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేస్తా మన్నారు. రక్తహీనత ఉన్నవారికి ఐరన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేస్తామన్నారు.విద్యార్థులకు నెలసరి సమ స్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కొండారెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఎఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

భూహక్కు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా గత 20 సంవత్సరాల నుండి భూములను తమ ఆధీనంలో పెట్టుకొని పొజిషన్ సర్టిఫికెట్ తో సాగు చేసుకుంటున్న రైతులకు శాశ్వత భూహక్కు పట్టాలను గురువారం జిల్లా కలెక్టర్ హరినారాయణ ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో జెడ్‌పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎంపీపీ పద్మజా రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీఓ భాస్కర్‌ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 271 పట్టాలకు గాను 755.69 ఎకరాల భూమి లబ్ధిదారులకు పట్టాలు అందించి సొంతం చేసినట్టు తహశీల్దార్ పి లక్ష్మీ నరసింహ ం తెలిపారు నూతనంగా 7 అసైన్డ్ భూముల పట్టాలను అందించామన్నారు గత 20 సంవత్సరాల నుండి భూములు తమ ఆధీనంలో ఉన్న ఎలాంటి ప్రయోజనం లేకుండా ఉండిందని ప్రభుత్వం తమ బాధలను గుర్తించి పట్టాలు అందించినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టాలకు కషిచేసిన ఎమ్మెల్యే విక్రం రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రవితేజ, జేసీస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు, పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి, సిబివరం సర్పంచ్ నరసయ్య,, షేక్ జిలానీ, వీఆర్వోలు వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.


పారిశుద్ధ్యంపై ఫిర్యాదు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: గ్రామాలలోని శానిటేషన్ పై గ్రామస్తులు మండల కమాండ్ కంట్రోల్ రూమ్ నంబర్ కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓ దేవం కొండ ఈశ్వరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధిలోని ప్రజలు ప్రస్తుతం వర్షాకాలంగా తుపాను హెచ్చరిక చేసినందున గ్రామాలలో వర్షాలు పడుతున్న సందర్భంగా ఏదైనా శానిటేషన్ సమస్యలు తలెత్తినచో ఉదయగిరి మండల కమాండ్ కంట్రోల్ రూమ్ నెం. 9491076787 కు తెలపాలన్నారు. 17 పంచాయతీల కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో తలెత్తే సమస్యలను పరిష్కరిం చేందుకు గ్రామ ప్రజలు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ

జ్యోతిశీనుకు అభినందన

ప్రజాశక్తి-సీతారామపురం: ఆంగ్ల బోధనా ఉపాధ్యాయుని జ్యోతి శ్రీనివాసులను మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు అభినందించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఆంగ్ల విషయ పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిధిలోని వెంగళరావునగర్ పాఠశాలకు చెందిన ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు జ్యోతి శ్రీనివాసులు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఆంగ్ల బోధన హరిదాసు వేషంలో బుర్రకథ రూపంలో బోధించడం తిలకించి ఉపాధ్యాయుని అభినందించారు. కార్యక్రమంలో ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు, పాఠశాల సముదాయ అధ్యక్షులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి బాలకేశవులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణ సాధికార సమితి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థానిక నాయీ బ్రాహ్మణ సాదికార సమితి విస్తత ప్రచారం చేపట్టారు. గురువారం పట్టణంలో టిడిపి నెల్లూరు పార్లమెంటు నాయీబ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు ఆళ్లూరు శ్రీహరి, కార్యదర్శి ఈదర శ్రీనివా సులు ఆధ్వర్యంలో ఈ ప్రచారంను నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం పద్మజ నర్సింగ్ హోమ్ నిర్వాహకులైన డాక్టర్ పి పద్మజ, సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని చదివి స్తూ సంరక్షిస్తున్న చిన్నారి చలం చర్ల.మహిమకు గురువారం కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు బుర్లా రఘు కుమార్ రెడ్డి, ఎంవిఎన్ ప్రసాద్ రావు, ఎం. అజిత్ బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త సేవా సంస్థ కార్యాల యంలో ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ నేర్చుకుంటు న్న మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ పి.పద్మజ పెద్ద మనసుతో తల్లి తండ్రులు ఇద్దరూ లేని చిన్నారి మహిమను దత్తత తీసుకోని చదివిస్తూ, సంరక్షిస్తూ ఉండటం గొప్ప విషయం అని తెలిపారు. అంతే కాకుండా నేడు మహిమ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు నూతన వస్త్రాలు, కేకు, చాక్లెట్స్ అందజేసిన డాక్టర్ పి పద్మజకి ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నామని తెలిపారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి: విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్, వ్యవస్థాపక అధ్యక్షులు, వై.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గుప్త దాత సహకారంతో కావలి పరిసర ప్రాంతమైన కాలేరి గుంట గిరిజన కాలనీలోని 60 మంది గిరిజనులకు భోజనం ప్యాకెట్లు, అరటి పండ్లు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ కిరణ్ కుమార్ అధ్యాపకులుగా బాధ్యతలు నిర్వహిస్తూ,పేదలకు ఎన్నో సామాజిక సేవా కార్య క్రమాలు, చేస్తున్నారన్నారు .విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్, చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.కిరణ్ కుమార్ మాట్లాడారు.

రైతులకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-సంగం: మండలంలోని వంగల్లు, మర్రి పాడు, సంగం, కొరిమెర్ల గ్రామాలలో తహశీల్దార్ నాగరాజు రైతు లకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.గత 20 ఏళ్లగా సాగు చేసుకుంటున్న అసైన్మెంట్ పట్టాలకు భూ హక్కు కల్పిస్తూ లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల తో కలిసి ఆయన భూ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. నాలుగు గ్రామాలలో 39 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-సంగం: మండలంలోని వీర్లగుడిపాడు గ్రామానికి చెందిన తాటిబోయిన ప్రసాద్ చిన్నారి గుండెకు రంధ్రం పడడంతో మెరుగైన వైద్యం చేయించే స్తోమత ఆ కుటుంబానికి లేక తినడానికి తిండికి ఇబ్బందులు ఎదుర్కొంటూ తన నానమ్మైనా చెంచమ్మ ఒడిలో తలదాచుకుంటూ నిస్సహాయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు..ఆ కుటుంబానికి ఎటువంటి అండదండలు లేక సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో ఆ కుటుంబ పరిస్థితిని ఐక్యఫౌండేషన్ ప్రతినిధులకు తెలియడంతో వెంటనే స్పందించిన అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ గౌరవ సలహాదారు మిత్తికాయల పెంచల్ యాదవ్ తమ మాతమూర్తి మిత్తికాయల కొండమ్మ గారి రెండవ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఆ కుటుంబానికి ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడే బియ్యం, నిత్యావసరసరుకులు, కూరగాయలు,పండ్లు అందజేశారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

ప్రజాశక్తి-కావలి: స్థానిక జె.కె. పారడైజ్ లాడ్జిలో కొండా హరి ప్రసాద్ రెడ్డి (57) బుధ వారం తెల్ల వారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘ టన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గతంలో జనతా పేటలో ఉంటూ, ప్రస్తుతం హైదరాబాద్ జీడిమెట్లలో నివసిస్తున్న మతుడు తన పొలం విషయం లోను,వ్యక్తిగత విషయాలలో మనస్థాపంచెంది, ఆత్మహత్యకు పాల్పడినట్లు అయన భార్య జ్యోత్స్న రిపోర్ట్ మేరకు ఒకటో పట్టణ సి. ఐ. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిజిటల్ పేమెంట్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి- కోవూరు: పంచాయతీకి ఇంటి పన్ను, కుళాయి పన్ను చెల్లించే ప్రజలు డిజిటల్ లావాదేవీలపై ప్రత్యేక దష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీలో గురువారం మొట్టమొదటి డిజిటల్ లావాదేవీల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం పంచాయతీకి సంబంధించి ఇంటి పన్ను, కుళాయి పన్ను ఇతరత్రా అన్నింటికీ డిజిటల్ లావాదేవీల ద్వారా చేపట్టాలని ఆదేశించి దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకుని రానున్న రోజుల్లో అన్ని పన్నులను డిజిటల్ లావాదేవీల ద్వారా చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మొట్టమొదటి డిజిటల్ పేమెంట్ చేసిన పి. వెంకటరమణయ్యను ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అభినందించారు.

వర్క్ బుక్‌లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు: ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించి వర్క్ బుక్‌పై ప్రత్యేక దష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ అన్నారు. కోవూరు మండలం, పాటూరు పంచాయతీ పరిధిలోని చెంచమ్మ తోపు, చక్కిరాల దిబ్బ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన బుక్‌లో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరిదిద్ది విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు చదవడం, రాయడంపై దష్టి పెట్టాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న కాంప్లెక్స్ స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచన చేశారు.

వర్షానికి దెబ్బతిన్న పంట పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటను గురువారం మండల వ్యవసాయ అధికారి వి. రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని జి. కొండ రెడ్డిపల్లి లో వర్షానికి దెబ్బతిని నేలకు వాలిన వరి పంటను పరిశీలిం చారు. నష్టాన్ని అంచనా వేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నష్ట నివేదికను ఉన్నతాధి కారులకు అందిస్తామ న్నారు పంట పొలాల్లో నీరు నిలువ ఉండకుండా రైతులు చూసుకోవాలన్నారు. వరి కంకులపై ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని కంకులపై పిచికారి చేయాలన్నారు.


పంటను పరిశీలిస్తున్న దృశ్యం